ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం



హుజూరాబాద్‌లో నివాళి అర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక, నాయకులు





జమ్మికుంటలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు..



గంగాధరలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్..

హుజూరాబాద్: నేటి మహిళలు చాకలి ఐలమ్మ ధైర్యాన్ని పునికిపుచ్చుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధికశ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని హుజూరాబాద్‌లోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రజాకార్లకు దీటుగా ఐలమ్మ చూపిన పోరాట పటిమ గొప్పదని, తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిందని కొనియాడారు. నాటి గడీల పాలనకు వ్యతిరేకంగా తెలంగాణలోని ఎంతోమందిని ఉద్యమం వైపు నడిపించిందని గుర్తుచేశారు. రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, రజక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయికృష్ణ, శ్రీధర్, శంకర్, రాజమౌళి, నాయకులు సుమన్, ఇమ్రాన్ ఉన్నారు.

ఐలమ్మ పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తి

భూమి, భుక్తి కోసం ఐలమ్మ పోరాడారని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు వెంకటేశ్ అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఐలమ్మ పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం కావాలని ఆకాంక్షించారు. దోపిడీ పాలన నిర్మూలన, వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రాణాలను అర్పించారని, నేటి మహిళలు ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఐలమ్మ జీవిత చరిత్ర, పోరాట స్ఫూర్తిని పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి బొద్దు రాజు, మండల నాయకులు గరిగే రాములు, అనుదీప్, సాయిచందు పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని బ్రిడ్జి సమీపంలో ఐలమ్మ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రజక సంఘం అధ్యక్షుడు సదానందం, నాయకులు పాల్గొన్నారు.

గంగాధర: మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి మాట్లాడారు. తెలంగాణ మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ఐలమ్మ ప్రతీకగా నిలిచిందన్నారు.

సైదాపూర్: మండల కేంద్రంలో సైదాపూర్ రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజయ్య, రజక సంఘం అధ్యక్షుడు సమ్మయ్య, సంతోష్, కృష్ణమూర్తి, రామ్మూర్తి, ఐలయ్య ఉన్నారు.

ఇల్లందకుంట: రజక సంఘం ఇల్లందకుంట మండల అధ్యక్షుడు రావుల ఎల్లయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పీఏసీఎస్ వైస్‌చైర్మన్ కందాల కొమురెల్లి, మాజీ ఎంపీటీసీ కుమార్, మాజీ సర్పంచ్ శ్రీలత సురేందర్‌రెడ్డి, సంపత్, పర్శరాములు, శ్రీనివాస్, వేణు, రాజబాబు, మల్లయ్య, మల్లేష్, సాయికుమార్,వెంకటేశ్, రాకేశ్ పాల్గొన్నారు.

మానకొండూర్: మండలంలోని కొండపల్కల గ్రామంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలతో నివాళి అర్పించారు. అంతగిరి పోచయ్య, తిరుపతి, మొండయ్య, శ్రీనివాస్, రవి, సంపత్ పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో ఐలమ్మ విగ్రహానికి ఎంపీవో ప్రభాకర్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రజక సంఘం నాయకులు శ్రీనివాస్, సంతోష్, తిరుపతి, క్రాంతి, దండు కొంరయ్య, కల్లెపల్లి రాజయ్య, వెంకటేశ్, శంకరయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేటతో పాటు వివిధ గ్రామాల్లో రజక సంఘాల ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఆమె విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎల్లయ్య, లచ్చయ్య, కొమురయ్య, భూమయ్య, శ్రీనివాస్, తిరుపతి, పర్శరాములు, రాజేందర్, సంపత్, సంతోష్, ముత్తయ్య పాల్గొన్నారు.

చిగురుమామిడి: ఐలమ్మ ఆశయసాధనకు నడుం బిగిద్దామని మాజీ జెడ్పీటీసీ గీకురు రవీందర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని మినీ బస్టాండ్ ఆవరణలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్, నాయకులు రవీందర్, రాజయ్య, దశరథం, వేణుగోపాల్, రాములు, కుమార్, కనుకయ్య, బాలకృష్ణాచారి, సమ్మయ్య, హుస్సేన్, వెంకటేశ్ పాల్గొన్నారు.



శంకరపట్నం: కేశవపట్నంలో..



చిగురుమామిడిలో...



ఇల్లందకుంటలో..



గన్నేరువరం: ఖాసీంపేటలో...



శంకరపట్నం: మండలంలోని మెట్‌పల్లి పెద్దచెరువు మత్తడి కూలిపోతోంది. భారీ వర్షాలకు లింగాపూర్ గ్రామాన్ని ఆనుకుని ఉన్న మెట్‌పల్లి పెద్ద చెరువుకు పైనుంచి వరద వస్తోంది. మత్తడి కూలిపోతుండడంతోపాటు నీరు కిందికి వెళ్తోంది, వెంటనే మరమ్మతు చేయకుంటే గండి పడి వందల ఎకరాల్లోని వరి నీటమునిగే అవకాశం ఉంది.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి

కవిత, డీఈ సాగునీటిశాఖ, సెల్ నం : 91778 12458

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9553955664

రైల్వే సమాచారం

జమ్మికుంట నుంచి ప్రతీరోజు నడిచే రైళ్ల సమాచారం

జమ్మికుంట నుంచి కరీంనగర్, బల్లార్షా(ఎగువ) వైపు..		
12761:	తిరుపతి-కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్(గురు, ఆదివారాలు)	05.26 గంటలకు
17003:	రామగిరి ఎక్స్‌ప్రెస్-కాజీపేట్-సిర్పూర్ టౌన్	06.05 గంటలకు
17011:	ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్-హైదరాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	07.55 గంటలకు
17033:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్-భద్రాచలం రోడ్ టూ బల్లార్షా	10.01 గంటలకు
12757:	కాగజ్‌నగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	10.43 గంటలకు
12771:	రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ రాయ్‌పూర్ జంక్షన్	(రాత్రి)1.04 గంటలకు
12791:	ధానాపూర్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ ధానాపూర్	11.34 గంటలకు
16093:	లక్నో ఎక్స్‌ప్రెస్(బుధ, శని)-ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో జంక్షన్	18.08 గంటలకు
16031:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది,బుధ,గురు)-ఎంజీఆర్ చెన్నైసెంట్రల్ టూ లక్నో	18.08 గంటలకు
17233:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	18.25 గంటలకు
17035:	కాజీపేట్ బల్లార్షా ఎక్స్‌ప్రెస్-కాజీపేట్ టూ బల్లార్షా	23.18 గంటలకు
12592:	యశ్వంత్‌పూర్ టూ గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్(మంగళవారం)	08.55 గంటలకు
జమ్మికుంట నుంచి కాజీపేట్, వరంగల్(దిగువ) వైపు..		
12772:	రాయ్‌పూర్ సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్-రాయ్‌పూర్ టూ సికింద్రాబాద్	04.11 గంటలకు
17234:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్-సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	05.44 గంటలకు
17036:	బల్లార్షా కాజీపేట్ ఎక్స్‌ప్రెస్-బల్లార్షా టూ కాజీపేట్	07.20 గంటలకు
17012:	ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్-సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	13.55 గంటలకు
17034:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ సిర్పూర్‌టౌన్ టూ భద్రాచలం రోడ్	14.45 గంటలకు
16032:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, సోమ, గురు)- శ్రీమాతా వైష్ణోదేవి కత్రా టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	15.34 గంటలకు
16094:	లక్నో ఎక్స్‌ప్రెస్ (మంగళ, శుక్ర)- లక్నో జంక్షన్ టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	16.09 గంటలకు
12758:	కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్-సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	16.30 గంటలకు
12792:	సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్-దానాపూర్ టూ సికింద్రాబాద్ 1	7.42 గంటలకు
17004:	రామగిరి ఎక్స్‌ప్రెస్-బల్లార్షా టూ కాజీపేట్	19.09 గంటలకు
12762:	తిరుపతి ఎక్స్‌ప్రెస్(గురు, ఆది) కరీంనగర్ టూ తిరుపతి	20.24 గంటలకు
12591:	గోరఖ్‌పూర్ టూ యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(ఆదివారం)	10.09 గంటలకు

క్లుప్తంగా

ఎస్సైలకు సన్మానం



ఎస్సై శేఖర్‌ను సన్మానిస్తున్న నాయకులు

రామడుగు: రామడుగు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వి. శేఖర్‌ను మంగళవారం మండల కేంద్రానికి చెందిన గౌడ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. గౌడ సంఘం అధ్యక్షులు గోనేపల్లి రాజయ్య, ఉపాధ్యక్షులు అనుపురం రాజయ్య, మాజీ సర్పంచ్ పంజాల జగన్మోహన్‌గౌడ్, సంఘం నాయకులు పూరెల్ల తిరుపతి, శ్రీకాంత్‌గౌడ్, పంజాల శ్రీనివాస్‌గౌడ్, అనుపురం తిరుపతి, గోనేపల్లి లచ్చయ్య, రాయమల్లు, రాజేశం, శంకర్, తిరుపతి, పర్శరాం పలువురు పాల్గొన్నారు.

గంగాధర: ఇటీవల గంగాధర పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చిన ఎస్సై నరేందర్‌రెడ్డిని మండలంలోని పలువురు మాజీ ప్రజాప్రతినిధులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శాలువాలు కప్పి సన్మానించారు. గ్రామాల్లో గుర్తుతెలియని వ్యక్తులు, అనుమానితులు సంచరించినా, గంజాయి వంటి మాదకద్రవ్యాలు అమ్ముతున్నట్లు తెలిసినా సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

మత్స్యకార్మిక సంఘం

చొప్పదండి: మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా చొప్పదండి పట్టణానికి చెందిన పిట్టల వెంకటేశ్, ఉపాధ్యక్షుడిగా నూనె శేఖర్ నియామకమయ్యారు. టీఎంకేఎంకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ముకుందలాల్ మిశ్రాభవన్‌లో జరిగిన సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చెరువు, కుంటలను ఆక్రమణల నుంచి రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. తమ నియామకానికి కృషి చేసిన మత్స్యకార్మికులకు వెంకటేశ్, శేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పిట్టల సంపత్, ఘనవేని లచ్చయ్య, తామర మల్లేశం, నర్సయ్య, బీనవేని మల్లేశం, తదితరులున్నారు.

గన్నేరువరంలో వైద్యశిబిరం



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ ప్రేమ్‌సాగర్

గన్నేరువరం: మండల కేంద్రంలో ప్రభుత్వ ఆయుర్వేదిక వైద్యశాల ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. వృద్ధులకు రక్తపోటు, మధుమేహం, షుగర్, కీళ్లనొప్పులు తదితర పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. యాభైఏళ్లు పైబడిన వారికి ప్రభుత్వం నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు సూచించారు. కార్యక్రమంలో వైద్యులు ప్రేమ్‌సాగర్, జిల్లా ప్రోగ్రాం అధికారి ప్రవీణ్‌కుమార్, పార్మాసిస్ట్ అనిల్, సుధాకర్, ఎఫ్ఎన్‌వో సుమలత, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే కవ్వంపల్లి ఫోకస్
- ప్రజాభవన్‌లో కార్యదర్శులతో సమీక్ష



కార్యదర్శులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్: మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గ సమస్యలపై దృష్టి సారించారు. మహాత్మానగర్ గ్రామంలోని మానకొండూర్ ప్రజాభవన్‌లో మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలు, పెండింగ్ పనులపై ఆరా తీశారు. గ్రామాల్లో చేపట్టాల్సిన పనులు, కార్యక్రమాల గూర్చి అడిగి తెలుసుకున్నారు. వర్షాలతో జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో పారిశుధ్యంలోపించకుండా చూడాలని ఆదేశించారు. జ్వరాలు ఉన్న గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహించాలని, అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని, క్లోరినేషన్ నీటిని సరఫరా చేయాలని, వీధుల్లో పిచ్చిమొక్కలు తొలగించాలని, త్వరలో అన్ని గ్రామాల్లో పర్యటిస్తానన్నారు. ఎంపీడీవో విజయ్, తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు దెబ్బతిన్న పంటల పరిశీలన



వరిపొలాలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఏడీఏ ప్రియదర్శిని, తదితరులు

గంగాధర: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి మంగళవారం పరిశీలించారు. మండలంలోని చాలా గ్రామాల్లో పత్తి, వరి తదితర పంటలు దెబ్బతినడంతోపాటు వరదలకు వరి పొలాల్లో ఇసుక మేటలు వేసింది. డీఏవో వరిపొలాలను పరిశీలించి పంట నష్టం వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని తెలిపారు. వెంట ఏడీఏ ప్రియదర్శిని, మండల వ్యసాయాధికారి శ్రీనివాస్, రైతులు ఉన్నారు.

ఇరుముడితో శబరిమలకు



ఇల్లందకుంట: మండలంలోని రాచపల్లి గ్రామంలో మంగళవారం అర్చకుడు బ్రహ్మశ్రీ సువర్ణశ్రీధర్‌శర్మ అయ్యప్ప దీక్ష స్వాములకు ఇరుముడి కట్టి ఆశీర్వచనం చేశారు. ఇరుముడి కట్టుకున్న స్వాములు మాల విరమణకు అయ్యప్పస్వామి నామస్మరణ చేస్తూ కేరళలోని శబరిమలకు బయలుదేరి వెళ్లారు.

క్రైం వార్తలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం శివారులో మంగళవారం కారును బైక్ ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు.. మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన వెంగళ నాగయ్య, అన్నారపు బాల్‌లింగం బైక్‌పై హుజూరాబాద్ నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా కేశవపట్నం శివారులోని హోటల్ వద్ద కారు రోడ్డుపైకి వస్తుండగా ఢీకొట్టారు. బైక్ నడుపుతున్న నాగయ్యతోపాటు బాల్‌లింగం రోడ్డుపై పడడంతో తీవ్రగాయాలయ్యాయి. ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతుండగా కేశవపట్నం శివారులో వన్‌వే ట్రాఫిక్ నడుస్తోంది. రోడ్డుపై పడినప్పుడు వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు. ప్రమాదంలో గాయపడిన ఇద్దరిని కరీంనగర్‌లోని ఆస్పత్రికి తరలించామన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

సైదాపూర్: మండలంలోని వెన్కెపల్లి, ఘణపూర్ గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన తనిఖీల్లో 22 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుకొని సీజ్ చేశామని సైదాపూర్ ఎస్‌ఐ తిరుపతి తెలిపారు. చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన పెదబత్తుల కుమార్ రేషన్‌బియ్యాన్ని డీలర్లు, లబ్ధిదారుల వద్ద కొనుగోలు చేసి అక్రమంగా మిల్లులకు తరలిస్తున్నాడు. పక్కా సమాచారంతో తనిఖీ చేయగా ఓ ఇంటిలో నిల్వ చేసిన బియ్యాన్ని గుర్తించామని, కుమార్‌పై కేసు నమోదుచేశామని ఎస్‌ఐ వివరించారు.మండలంలో అక్రమ బియ్యం దందా చేస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించనున్నామని హెచ్చరించారు.

చోరీలకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

జమ్మికుంట: చోరీకి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు. పట్టణంలో శాలవాడకు చెందిన పసునూటి వ్యక్తి ఎస్‌బీఐ ఎదుట అనుమానస్పదంగా తిరుగుతుడగా అదుపులోకి తీసుకొని విచారించగా ఆగస్టు 19వ తేదీన పాత మార్కెట్ రోడ్డులోని ఓ ఇంటితోపాటు పాటు పలుచోట్ల చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడని వివరించారు.

వర్షాలకు గేదె మృతి

వీణవంక: మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన రైతు మద్ది ప్రవీణ్ పాడి గేదె సోమవారం రాత్రి మృతి చెందింది. వర్షాలకు గేదె ఒక్కసారిగా కుప్పకూలిందని, వెంటనే అప్రమత్తమై పశువైద్యులకు సమాచారం అందిచ్చే లోపే మృతిచెందిందని, రూ.యాభైవేల నష్టం జరిగిందని, ప్రభుత్వమే ఆదుకోవాలని రైతు వాపోయాడు.

12న గెస్ట్ ఫ్యాకల్టీ ఇంటర్వ్యూలు

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో 2024-25 సంవత్సరానికి తెలుగు, బోటనీ, డెయిరీసైన్స్ సబ్జెక్టులు బోధించుటకు గెస్ట్ ఫ్యాకల్టీ దరఖాస్తుదారులకు 12న ఇంటర్వ్యూలను నిర్వహించనున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ రమేశ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. గడువులోపు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.

మండపాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి



నిర్వాహకులతో మాట్లాడుతున్న సీఐ ప్రకాశ్‌గౌడ్

చొప్పదండి: వర్షాల నేపథ్యంలో వినాయక మండపాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని చొప్పదండి సీఐ ప్రకాశ్‌గౌడ్ సూచించారు. పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం మండపాల నిర్వాహకులతో అవగాహన సమావేశం నిర్వహించారు. మండపాలకు వచ్చేవారి పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, భక్తిశ్రద్ధలతో పూజలు చేసుకునే అవకాశం ఇవ్వాలన్నారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలని, కాలువలు, చెరువుల వద్ద నిమజ్జనం చేసేటప్పుడు జాగ్రత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ గొల్లపల్లి అనూష, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం



మాట్లాడుతున్న డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి

జమ్మికుంట: జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందిస్తామని ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నిరకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రతి సోమవారం, గురువారం గైనకాలజిస్టులు అందుబాటులో ఉంటారని తెలిపారు. హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రికి సంబంధించిన అన్నిరకాల స్పెషలిస్ట్ వైద్యుల సహారం తీసుకుంటామని, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత



గన్నేరువరం: మండలంలోని మాదాపూర్‌కు చెందిన సంపతి చందు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా గ్రామానికి చెందిన యువకులు, ప్రజలు మంగళవారం పరామర్శించారు. గంగాధర శ్రీకాంత్(తిరుపతి), పెంచాల శ్రీనివాస్ రూ.5 వేల చొప్పున, పెంచాల రాకేశ్ రూ. వెయ్యి, అలాగే మిగతా మిత్రులు కలిసి రూ.4 వేలు అందజేశారు. కార్యక్రమంలో మల్లేశం, అంజి, మల్లారెడ్డి, ముత్యంరెడ్డి, మాజీ సర్పంచ్ సంపత్, కుమ్మరి రమేష్, సురేష్, అంజయ్య, సత్యనారాయణ, శరత్, ఈశ్వర్, రామ్ పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదులో బీజేపీ నాయకులు

హుజూరాబాద్: బీజేపీ సభ్యత్వ నమోదులో హుజూరాబాద్ నంబర్‌వన్‌గా ఉండాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పట్టణాధ్యక్షుడు గంగిశెట్టి రాజు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసే కార్యకర్తలు, నమ్మిన ఆశయం కోసం కట్టుబడి ఉండేది బీజేపీ అని అన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున బీజేపీ కుటుంబంలో చేరి సభ్యత్వం తీసుకోవాలని కోరారు. కోఆర్డినేటర్లుశ్రీనివాస్, శశిధర్, రాజశేఖర్, నాయకులు రాజిరెడ్డి, శేషయ్య, సత్యనారాయణ రెడ్డి, జిల్లా సుధాకర్, ముత్యం రావు, శ్రీనివాస్, ప్రభాకర్, పైళ్ల వెంకట్‌రెడ్డి, నల్ల సుమన్ పాల్గొన్నారు.

మానకొండూర్: కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని అధిక సంఖ్యలో బీజేపీ సభ్యత్వ నమోదు చేయించాలని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కరాచారి కోరారు. మానకొండూరులో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. అన్నివర్గాల అభివృద్ధి కోసమే కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, నాయకులు రమణగౌడ్, శ్రీనివాస్, కంది రాజిరెడ్డి, శీలం కుమార్, పోచంపల్లి శ్రీనివాస్, నందగిరి బలరాం, బాషబోయిన ప్రదీప్‌యాదవ్, మీస రమణయ్య, రమేశ్‌పటేల్, మార్క సుమతి, మాచర్ల కోటేశ్వర్ పాల్గొన్నారు.

రోడ్డు పక్కన సంత ప్రయాణికులకు చింత



శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం బస్టాండ్ ఎదుట జాతీయ రహదారి పక్కన ప్రతీ సోమవారం కూరగాయల సంత నిర్వహిస్తుంటారు. కేశవపట్నంతోపాటు కొత్తగట్టు,వంకాయగూడెం, తాడికల్, మొలంగూర్ క్రాస్, గొల్లపల్లి గ్రామాలు జాతీయ రహదారిని ఆనుకొని ఉండడంతోపాటు ఆయా వారాల్లో ఈ గ్రామాల్లో రోడ్డు పక్కనే వారసంత కొనసాగిస్తున్నారు. దీంతో వాహనదారులతోపాటు రోడ్డుదాటే క్రమంలో ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో పది మంది చనిపోగా సుమారు యాభై మందివరకు గాయపడిన సంఘటనలున్నాయి. అయినప్పటికీ రోడ్డు పక్కనే కూరగాయలు, పండ్ల విక్రయ దుకాణాలు వెలుస్తున్నా పోలీసులు, గ్రామపంచాయతీ అధికారులు నియంత్రించలేకపోతున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి.